# దాన యజ్ఞము

లంక కృష్ణమూర్తి

# దాన యజ్ఞము

అంబతే చరణాద్వంద్వ
మాలంబే బ్రహ్మణః ప్రియే ।
స్థిత్వామే మానసాంభోజే
పునీహివచనంమమ ॥

1956

Copy right Reserved

వెల 0—12—0

# కవిసమ్రాట్

# శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి అభిప్రాయము

---

శ్రీ లంక కృష్ణమూర్తి గారిచే విరచింపబడిన "దానయజ్ఞము" అన్న చిన్న కావ్యమును చదివితిని. గ్రంథకర్త యీ కావ్యము దేని నుద్దేశించి వ్రాసెనో పీఠికయే దానిని సర్వమును వ్యక్తపరచుచున్నది.

ఇంకఁ గవిగారి రచనా వైదుష్యమును గూర్చి మాత్రమే చెప్పవలయును. వీరికి సంస్కృతాంధ్రములయందు చక్కని పాండిత్యము కలిమియు, వీరి పద్యరచనా కౌశల్యము వీరి గ్రంథము వలనఁ దెలియుచున్నవి. ఇంతటి రచనా శక్తితో వీరు మహాకావ్య రచనయు చేయ గలరు. అట్టికావ్యరచనకిక గడంగుదురని యాశించుచున్నాడను.

విశ్వనాథ సత్యనారాయణ.

12-6-1956

# మున్నుడి

ప్రపంచమంతట దేశములనడుమ, జాతుల మధ్య, మతము లొండొంటికి, భాషలపేరట విద్వేషములు ప్రబలి తాండవించుచున్న నేటిమానవ సంఘపు సంస్కృతియే యొకవింతగాఁ దోచుచు త్వరితమగు మార్పునుచెందుచు తుదకెట్లుపరిణమించునో తెలియరానిదై యున్నది. మానవుఁడు నేడు ధర్మమును కట్టుబడికి లోబడక స్వేచ్ఛావర్తనుఁడై యుండుటయు, ఔదారస్వభావమును విడిచి కేవలము స్వార్థపరుఁడై యుండుటయు దీనికి ముఖ్యకారణములై యున్నవి. ఒకరొకరిపై నాధారపడియుండునీ మానవసంఘమున పరహితచింతనోదారభావము విలసిల్లు చున్నంత వరకే యెల్లర క్షేమమునకు క్షేమము. అది నశించి మానవులేనాఁడు పూర్తిగ స్వార్థపరులౌదురో నాఁడే యుద్ధాగ్ని ప్రారంభించును. పరహిత కార్యమే ధర్మమునకుఁ బునాదిరాయి. పరహితకార్యమునే దానమనియుఁ జెప్పవచ్చును. పరహితకార్యమునకు మూలములైనవి ప్రేమ, దయ, ధర్మపరత, జ్ఞానము మొదలైనవి. వీనిలోఁ బ్రేమదయలు మానవునకు సహజములు. తన భార్యాపుత్రులపైనను, తనవారిపైనను మాత్రమే కాక, ప్రాణిమాత్రముపైఁ గలవిశాలప్రేమ, విశాలమగుదయ, ఉత్తమమగు ధర్మపరత, ఉత్తమమగు జ్ఞానము—ఇవన్నియు నుదారగుణముయొక్క— పరాకాష్ఠకుఁ జెందినవై యొకే తత్త్వమునకుఁ జెందినవి. దీనినే 'కరుణ' యని ఒక్కమాటలోఁ జెప్పవచ్చును. అప్రయత్నమగు దానమునకు బీజము వంటిది కరుణయే. ప్రయత్నపడి చేయు దానములును, నిర్బంధము కలనఁ జేయుదానములును గలవు. వానికంటె కేవలము కరుణాప్రేరితమగు దానమత్యుత్తమము.

ఈ దానమునే యజ్ఞముగ నాచరించుచు స్వార్థమునణంచు కొనుచు వచ్చినచో నేటి మానవుఁడు మరల నున్నతి నందుటకవకాశ మేర్పడును. ప్రపంచము నందలి భీషణ విద్వేషాగ్నులను దుఃఖాగ్నులను చల్లారి ప్రపంచము ప్రశాంత తపోవనమగును.

ఈ కేవల కరుణామృతమే కారణముగాగల దానము నాదర్శముగ చూపున దీ కావ్యము. దీనిలో భారత రత్నాకరమందలి యొక యనర్ఘరత్నమగు సక్తుప్రస్థచరిత మితివృత్తముగ గ్రహింపఁబడినది. భారత మందలి కథకును, ఈ కావ్యమందలి కథకును కొంత భేదము కలదు. భారతమందలి కథలో సక్తుప్రస్థుని దానము, తపోవృత్తి, నిత్యకర్మనిష్ఠ, అతిథి సత్కారము, మొదలగునవి ధర్మజుని యశ్వమేధ యాగము, అందలి దానములు, వీనితో పోల్చఁబడియున్నట్లు తోచును. అందు సక్తుప్రస్థుని దానమును వర్ణించు సందర్భమున వాని నిష్కల్మషవృత్తి మొదలగువానికి తోడుగ నతిథియగు బ్రాహ్మణునకు (పరీక్షింపవచ్చిన ధర్మునకు) అర్ఘ్య పాద్యాదులిచ్చుట మొదలగు వర్ణనలు గలవు. సక్తుప్రస్థుని భార్య, కొడుకు, కోడలు దానమిచ్చుటకు ముందు క్రమముగా వారివారి ధర్మముల చర్చ గలదు. దానమునకు ఫలముగ వారికి బ్రహ్మలోక సిద్ధికలుగును. దానికి వ్యతిరేకముగ ధర్మజుని యజ్ఞము హింసాత్మకముగను, అతనిదానములు రాజసములుగను యున్నట్లు తోపఁజేయును. కాని యీ కావ్యమందలి కథలోని యాదర్శము కేవల కరుణామృతముచేఁ బ్రేరితమగు నాత్మసర్వస్వదానము. ఇచట సక్తుప్రస్థుని త్యాగమును వర్ణించుటలో విధ్యుక్తమార్గాచరణమును భావముకాని, అతిథికులగోత్రప్రశంస కాని, తుదకతిథికిఁ జేయవలసిన సాంప్రదాయికములగు మర్యాదల వర్ణనముకాని, దానమువలన దాతలకు గలిగిన బ్రహ్మలోక ప్రాప్త్యాది ప్రసక్తిగాని, అతిథి పరీక్షింప వచ్చిన దేవుఁడను విషయముకాని లేదు. ప్రాణిమాత్రము తోడి ప్రాణిపైఁజూపు

సహజమగు కరుణయొక్క పరాకాష్ఠయు, దానపు పరాకాష్ఠయుమాత్రము చూపఁబడినవి. ధర్మజుని వ్యక్తిత్వమునందుఁగాని యతని ధర్మనిష్ఠయందుఁ గాని యేలోటును సూచింపఁ బడియుండలేదు. వ్యక్తుల తారతమ్యమును చూపించుట కాక దానములందలి మహిమల తారతమ్యమును జూపించుట యే యీ కావ్యము యొక్క యుద్దేశము. ఇదియే యీ కావ్యమున స్పష్టముగఁ జెప్పబడియుండు విషయము. ధనికుల పరిస్థితులను, దానములను, పేదల పరిస్థితులతోను దానములతోను పోల్చి కొన్ని విషయములు కేవల వ్యంగ్యములుగ సూచింపఁ బడియున్నవి. ఈ కావ్యమున నాదర్శముగఁ జూపియుండు దానములవలన, జనులలో ఫలాపేక్షలేనిదై, స్వాభావికమై, త్యాగముతోఁగూడినదై విలసిల్లు కరుణాగుణము పెంపొందవలెననియు, అదిస్వార్థము లేనిదాన యజ్ఞమును స్వాభావికముగఁ జేయింపవలెననియు, ప్రేమ మొదలగు సవభివృద్ధికావలెననియు జనులు శుద్ధ జ్ఞానము కలవారై జగతి నొక శాంత తపోవన మొనర్పవలెననియు నాయాశ.

ఈ కావ్యమందలి మిగత యుదాత్త మూర్తులగు జమదగ్ని, ధర్మజుఁడు మొదలగువారి చరిత్ర చిత్రణమునుగూర్చియు, అందులకై భారతమందలి కథకును, ఈ కావ్యమందలి కథకును గలిగిన భేదములను గూర్చియు, ఈ కావ్యమందు గోచరించు మిగతయున్నత తత్త్వములఁ గూర్చియు నిచట చర్చించుట కవకాశములేనందున నా పనిని పాఠకులును, విమర్శకులును నిర్వహింపఁ బ్రార్థించుచున్నాను.

ఈ పుస్తకము కొనలో నిచ్చియుండు లఘు టిప్పణి మచ్చునకు కొన్ని విశేషాంశముల సూచించును కాని పూర్ణము కాదు. ఈ కావ్యగీత మందలి జీవభూతము లగు నుడుగులు వినువారి హృదయమును స్పృశించి ప్రతిసదింప మొదలిడినఁ జాలును. సార్థకత కలుగునని భావింతును.

శ్రీః

# దాన యజ్ఞము

౧

క॥ శ్రీదుఁ గరుణామూర్తిఁ
వేదాత్మకు యజ్ఞరూపు విశ్వాత్మకునిఁ
మూదయితు ధర్మరక్షకు
నాది పరబ్రహ్మమూర్తి నాత్మఁదలంతుఁ ॥౧॥

గీ॥ భార్గవాన్వయమునఁ దొల్లి ప్రభవమందె
నొక బ్రహ్మర్షి సుగుణాలయునికిపట్టు;
అతఁడు జమదగ్ని నామకుఁడఖిల విద్య
లభ్యసించినవాఁడు మహాత్ముఁడరయ ॥౨॥

శా॥ ఆతం డుత్తమమైన బ్రహ్మవిధియం దాసక్తుఁడై నిత్యముఁ
భూతప్రీతగఁ బంచయజ్ఞముల దేవుఁ గూర్చి చేయుఁ గడుఁ
బ్రీతిఁ సల్పుఁదపంబు నిష్ఠలుఁను సంవిత్ప్రాప్తికై యోగముఁ
జేతశ్శుద్ధికినై పరేశుపదముల్ చింతించు సేవామతిఁ ॥3॥

ఉ॥ లోకము నెల్ల మాయ యను, లోచనయుగ్మము మూసినంతనీ
లోకము దెందుఁగల్గునను, లోభము క్రోధము గామముం మదో
ద్రేకము వట్టి పిచ్చియను, దేవుని ధ్యానము చేయుచుంట య
స్తోక సుఖావహంబను, విశుద్ధతయే పరమార్థమంచనుఁ ॥౪॥

చ॥ ఒనరఁగఁదోఁడి భ్రాతలుల నూర్జితసాహసమంతఁగసంగోసన్
జననను సర్వమాపరము నాట్యవిశేషము కాయనన్ జరం
తః ఘన యోగసిద్ధిఁగని తక్కనొకండును విష్ణుఁగాంచనే
ర్చనె యును నామహార్షి మదిఁజొచ్చి వెలింగెడి యాత్మ
దీప్తులన్ ॥౫॥

క॥ వ్రతము నాతఁడు కర్మా
చరణపరుండయ్యుఁ గర్మ చయమంటకయే
వెరవ్రాదియుండు నీటన్
బరఁగుచుఁదడి కాని పద్మపత్రము భంగిన్ ॥౬॥

శా॥ గంగాతీరవనంబునందు బుుషి సంఘాతంబు వర్తించుచో
టంగావించు కొనెన్ని వాసమొక చోటన్ నిర్మలంబొస్థలిన్
సంగంబున్ బెడఁబాసి యాతఁడు యదృచ్ఛాప్రాప్త
సంతుష్టుఁడై
పొంగున్ మానిన వార్ధిభంగి మెలఁగున్ బుద్ధుండు
శుద్ధుండునై ॥౭॥

గీ॥ ఇట్టులుండఁగనొక్క నాఁడేగుదెంచె
నాబ్ధికంబాతనింటఁ దానందములకును
భక్తిసంయుక్తి నాతఁడు వలయు వస్తు
వులను సేకరింపఁగ మదిఁదలఁచి వెనలి ॥౮॥

సీ॥ తిలలు దర్భలు యవలును దెచ్చియునిచి
యొక్క హోమధేనువు పాలనుచితరీతిఁ
దెచ్చెఁ గలశంబు నిండుగఁ దెచ్చి తనకు
టీరమున నిర్మలస్థలి డించి డాచె ॥౯॥

ఉ॥ ఇమ్మహాసీయు సత్త్వముఁబరీక్ష యొనర్పఁగ ధర్ముఁ డెంచి క్రో
ధమ్మునకున్ బ్రభుండయిన దైవతమై తనరారు చెంతలోఁ గా
లమ్ముగ నట్టులే సమయ లక్ష్యము గల్గియె వేచియుండెనా
కమ్మున నుండి యేరికిని గన్పడకుండ నతండు నిత్త్రరీన్ ॥౧౦॥

ఉ॥ ఇంతయుఁ జూచుచుండి యొకయించుక తాళిమి యంకరా
కృతిన్
గొంతపరిత్యజించి మునికోపపువాడిమి మెల్లగాఁ బరీ
క్షింతమటంచు నెంచి గడిసెన్ బొడచూపెను సద్దులేకయూ
వంత పయస్సుఁ గ్రిందఁబడ నైచుచు శ్రాద్ధముఁ
బాడుచేయుచున్ ॥౧౧॥

మ॥ ఇదియెల్లన్ మునిచూచె నైనమదిలో నేపారు శాంతత్వమున్
గదలింపన్ వెలిఁబర్వరీతి వదనానన్ లేతనవ్వే చెలం
గెఁదపస్సిద్ధున కామహర్షికిఁ బరీక్షింపంగలో నెంచి స్వ
ర్ణదితీరంబున నేలఁదూటు పోడుమన్ క్షారోదకంబుట్టునే
॥౧౨॥

ఉ॥ కోపరసాధినేతయు సకుంఠితశాంతుఁ మహాత్ముసర్వసం
తాపతమో నివారణసుధానిధిఁగాంచి యనంతమూర్తి దాఁ
జూపున కందినట్లు మఃసాక్షిఁగ నట్టులెనిల్చియే మొయెం
తోపరితోషమందెఁ గనుదోయినిఁజల్లని నీరుచిందఁగన్ ॥౧౩॥

చ॥ పులకలు దేహమంతటిని ముంచఁగ మాటికిమాటికిన్ దళ
త్తళల మెఱుంగుటచ్చెరువుఁ దార్కొని వీచుపరత్వమారుతం
బులమదిపూవు వాలఁబరిపూర్ణత మొల్కి సతండు మానికిన్,
తలఁచుచు లోననాతనినె ధన్యతఁగన్నులు మోడ్చె
సంతటన్ ॥౧౪॥

గీ॥ కన్నుమూసిన యాయన క్షణమునంద
ప్రకృతిలో లీనమైపోయెఁ—బరమయోగి
దీనినెల్లను జూచెను, దీనినెల్లఁ
జూచెఁ జూపులకందని చూపుతోడ ॥౧౫॥

ఉ॥ శుద్ధచరిత్రుఁడిట్టులొక శోకముఁగోపముఁ బొందకన్నియున్
సిద్ధముచేయ వెండియును జేరువనున్న వనమ్ముఁజేరినన్
శ్రాద్ధముఁ బాడుచేయు కులనాశకుఁడీతఁ డటంచు వానికిన్
గ్రుద్ధులు భార్గవుల్ స్వపితరుల్ వెస శాపము వెట్టి రంతటన్
॥౧౬॥

మ॥ వికటాపర్ణము లోనఁబైకొని తమః ప్రబే దేవఁగా వారలు
న్నకలాచారత పీఁడు క్రోధమదిలోనసైన్చినాఁడందుచే
సకులత్వంబును బొందనీయనిసదాశ సంయమీంద్రుండుదా
సకలాకారము నొందె నెమ్మదిని జ్ఞాతఁ బొందకావంత
యుః ॥౧౭॥

ఉ॥ సంగవిహీనుఁడాతఁడు విచారము సేయఁడు దేసికిః మహో
త్తుంగ సమాధిసిద్ధుఁడు సతుల్యుఁడు విశ్వవిరాగి నీచపూ
షుంగిస్త రూప మొందియును మోదముతోఁ గుశపల్లవంబులం
దంగముఁజేర్చి చాలతడవట్టులెసల్చుమరల్చి చేతముః ॥౧౮॥

గీ॥ ముంగి రూపునఁ బ్రకృతితోఁ బొత్తు హెచ్చ
సంతకంతకు వెలయు మహానుభవము
కతన సణువణువున జగత్ప్రతిని గాంచి
మై మఱచు లోమఱచు నప్రమత్తుఁడెపుడు ॥౧౯॥

గీ॥ ఇట్టులెన్నేండ్లు గడచెనో యెఱుఁగునెవఁడు
కంటికగపడక తిరుగు కాలచక్ర
మందు నెందును వ్యాపించు నాకసంబు
నందు సలలాడు గాడ్పుల చందమందు ॥౨౦॥

గీ॥ విశ్వమెల్లను దమదిగా విశ్వమెల్లఁ
దామెయై చూచు బ్రహ్మర్షితతిచరిత్ర
మెట్లుగడచెనో, గడచునో యెవఁ డెఱింగి
చెప్పఁగాఁ గలఁడవ్యక్తసీమఁజొచ్చి ॥ ౨౧॥

౨

ఉ॥ ద్వాపరమ్మాయుగంబు నిశితంబగు భార్గవరామ గోష్ఠటన్
దాపమునొందినట్టి జననాయక వంశములెల్ల వెండియున్
దోఁపఁగ విఱ్ఱవీగుచును ద్రుంగఁగ ధర్మము తా ద్విపాదగో
రూపమునన్ జగద్విషమ రూపకమందుఁ దృతీయ ఘట్టమా
॥ ౨౨॥

ఉ॥ స్వాంతము నీరుచేసికొఁచన్ గలయట్టి విచిత్రమైన దుః
ఖాంతపురూపకానఁ బొలుపారెడియుత్తమపాత్రలట్లు, కా
లాంతజగద్విహాయసమునందలి తారల యట్లు కొంతదు
ర్దాంత నితాంత తేజుకరరాజులు వెల్గెను ద్వాపరంబునన్ ॥ ౨౩॥

సీ॥ ధర్మవిద్బోధక కర్మవీరుఁడు బ్రహ్మ
చర్యవ్రతుఁడు భీష్ముఁడార్యనుతుఁడు,
ధర్మభూభృద్ధర్మ వర్ములు మహానీయు
లాపంచపాండవు లమరసములు,

భూభృదాచార్యుండు పూర్ణధనుర్వేద
వేత్త ద్రోణుండు మహావీరవరుండు,
వీరుఁడా యోధనవీథి దానమునందు
సూర్యాభ తేజుండు సూర్యసుతుండు

॥ ధర్మ ధర్మప సత్కర్మ కర్మకృత్స్న
హాత్మభూభృత్సు శేఖరాగ్రగణ్య
వాచ్యుఁడును బ్రహ్మమునగునా వాసుదేవుఁ
డాబలాహ్వాయుఁడును వైల్లిరాయుగమున ॥౨౪॥

॥ అదియొక యంకమందలి సమాప్తి, నయానయతత్త్వ నిర్ణయం,
అదియొక కాలవీచిక, మహత్తరమైన పరీక్ష, క్రాంతిదం,
అదియొక కాలరుద్రపటుహాసము వీరరసప్రవర్షకం,
అదియొకసై నటించిచనె నాహవమా కురుభూమి;
దానికిఁ ॥౨౫॥

॥ కారయిత్రుండు తత్త్వసిద్ధి కర్మరహస్య విదుండు కృష్ణుఁ, డా
ధారవిహీనులైదుగురు ధార్మికులింతకుఁ గర్తలెన్నఁగాఁ
గారణమైనదు పల్లెలును గారవులీయక యుంట, కర్మ భూ
భారపు రాజులొప్పకొను వాఁడొక కాలపిశాచుఁ డెంచఁగన్
॥౨౬॥

శా॥ భీష్మాచార్యుఁడు చాలుచేసె నురమున్, విల్లంది
యాద్రోణుఁడున్
గ్రీష్మాదిత్యనిభోల్క వెల్గి తుటిలో లీలన్ ముగించెన్, అసం
దోష్మజ్యోతి కిరీటిపుత్రుఁడభిమన్యుం డారిపోయెన్, మహా
ర్చిష్మత్తేజులు ద్రౌపదీ తనయులున్ జీకట్లలోఁ
జచ్చిరే ॥౨౭॥

ఉ॥ కర్మరహస్య బోధపరికల్పిత ధర్మపరాగ్రహాగ్రస
ద్వర్మసుశర్మ పార్థకృత దారుణమారణయుద్ధ లబ్ధమై
పేర్మినిఁ గూర్చు రాజ్యమది వేడుకఁ గూర్పఁ బోయె సుంతయున్
ధర్మజు మానసంబునకుఁ దద్దయు నారట పెట్టె లోననే ॥౨౮॥

ఉ॥ ఇందఱఁ జంపి రాజ్యమదియొక్కటి పొందిన నెట్టులింపుఁ గా
మందరమెత్తి త్రిప్పినటు మానసమందున హింసతర్కమున్
బందుల చావులున్ మృతుల భార్యల యేడ్పులు దీనదృశ్యములున్
గొందలపెట్ట నా సహజ కోమలహృత్కమనీయమూర్తికిన్
॥౨౯॥

ఉ॥ వీరవధూలలామయును వీరసవిత్రియు నైన కృష్ణ తా
వీరతనూజ దుర్మృతికి వేఁగఁగ లోననె నష్టవత్సయై
యారటమందు గోవు వలె నాత్మసహాయయు
రాజ్ఞియా చుఁబెం
పొరుచునుండి, యామెస్థితి యాతసభావము నీరొనర్చెఁగన్
॥౩౦॥

గీ॥ సహజమగు ధృతిమాని విషాదమూని
యా నయజ్ఞుఁడు నేదారిఁగానలేక
యేకతమునఁ గలంగుచనేక విధము
లుగ వితర్కింపఁ దొడఁగె శాంతిఁగనుఁగొనఁగ ॥౩౦॥

శా। సంసారంబును వీడిపోయెదనటన్ జాలింతునా మేను, నా
యంసంబుల్ దెగఁగోసి యుద్ధములనింకైనన్ని వారింతునా,
కంసారాతిని జేరి కాళ్లఁబడినాకన్నీట దోగింతునా,
మాంసాసారము జీవితమ్మదినదామర్షోగ్రమున్
సౌఖ్యమే ॥౩౨॥

చ॥ అనితలపోయునాత్మజనులచ్చ్యుగఁ జెప్పెడి సాంత్వనమ్ములన్
వినియును వారిమాటవిననేరఁడు సారెకుసారెకున్ మదిన్
జెనకెడి ధర్మసంశయపు చీఁకటి గుంపున శాంతినిచ్చువె
ల్గునకయి ప్రాకులాడు దనకున్ దగు నొజ్జ లభింపఁగోరెడున్
॥౩౩॥

శా॥ శుచిత్తాంబుధి సంప్రవృత్తమథనంబిట్లు క్రమింపంగ ధ
ర్మాచార్యుండగు తాతచేఁగలుగ దివ్యంబై సమందేశ వాం
తోచోద్యంబుగ దుఃఖమెల్లఁ జనఁదోడ్తోఁగాలకంఠార్పితం
బై, చెన్నారు వివేక శాంతిసుధఁ దానార్జించెనయ్యాం
ధ్రుఁడున్ ॥౩౪॥

శా॥ దానిం గ్రైకొని నిత్యమోదమున విద్యాపూర్ణతన్ గాంతితో
నానైశ్వర్య బలంబుతో నతులవిజ్ఞానంబుతో ధర్మదీ
క్షానై పుణ్యముతో మహాద్రి ధృతితో క్షాంత్యాది
సంపత్తితో
దానోద్దామ యశంబుతోఁ జెలఁగెనా ధాత్రీశ్వరుం డెంత
యున్ ॥౩౫॥

శా॥ ఆవిశ్వంభరభర్త నాలుగుభుజాలట్లుండి యాత్మానుజుల్
సేవింపన్ ఘన వైభవంబు గుణముల్ చెన్నారఁ గల్యాణియై
యేవేళన్ ద్రుపదాత్మజాత సిరినా నేపార రాజిల్లెఁ దా
"నావిష్ణుః పృథివీపతిః" అనెడు నాన్యాయంబు
న్యాయ్యంబుగన్ ॥౩౬॥

ఉ॥ రాజన ధర్మరాజె ప్రజరంజిలఁ జేయుట యందు నింక నే
రాజులుఁ బోలరా ప్రభుని రాజిలు చల్లనిచూపుతోఁ బ్రజన్
రాజితభుక్తులిచ్చి యమరప్రజముం దనియించునట్టి యా
రాజకులావతంసు ననురాగపు రాజ్యము రామరాజ్యమా
॥౩౭॥

క॥ యజ్ఞేశుఁడైన కృష్ణుని
యాజ్ఞవడసి యశ్వమేధ యజ్ఞమొసర్చన్
రాజ్ఞియుఁ దానును దమ్ములుఁ
బ్రజ్ఞన్ దలపెట్టిరెల్ల ప్రాజ్ఞులు వలుకన్ ॥౩౮॥

॥ సర్వలక్షణోపేతమౌ జన్మపుణ్యాహము
మునుయథావిధి పూజించి పుడమిఁదిరుగ
విడువ నరుఁడు నారాయణుఁడనఁగఁడుగున
సాయపడ దానివెనువెంటఁ జనుచుఁజనుచు ॥౩౯॥

॥ నాల్గుదిక్కులఁగలయెల్ల నరపతులను
గెల్చి కానుకల్ గొని విభు కీర్తిఁజల్లి
యెల్లెడల మఖానికివారి నెల్లఁ బిలిచి
యశ్వముఁగొంచువచ్చెను హస్తిపురికి ॥౪౦॥

॥ సీ॥ యజ్ఞరక్షకుండు యజ్ఞభోక్తయునైన
వాసుదేవుఁడెల్ల పనులఁ దీర్పఁ
బానెనిలిచి యుండ ధర్మమూర్తి మఖంబు
మొదలుపెట్టెఁ బాండుపుత్త్రుఁడంత ॥౪౧॥

॥ సోదర బంధుమిత్ర హితసూచక మంత్రిపురోహితాప్తభృ
త్యాదరణీయ సాధుపురుషార్యగురుప్రతిభాప్రపూర్ణక
వ్యాదివినోదబోధద మహాత్మ బలశ్రితసత్రమరాజలో
కాదిసహాయుఁడౌ నతనియజ్ఞపు వైభవమెంచ శక్యమే ॥౪౨॥

॥ మహాజసుందర వైభవ సహితములగు
సౌధ వీధికాప్రాసాద చయములందు

సహజ సుమధురారామభూరుహములందు
నొక్కయాత్మతోఁ బలుకవద్యుతులెసంగ ॥౪౩

గీ॥ భవ్యగంగాలహరి నవభంగు లెసఁగ
నవ్య సంతోషలహరి యాననములందు
దివ్యరీతుల నటియింపఁ దే జరిల్లె
సువ్యవస్థప్రజయుఁ గడు సొగసు మీఱి ॥౪౪।

చ॥ ధనములు వస్త్రముల్ మణులు దారసుమాళులుఁ
జందనంబులున్
ఘనరథ దంతివాజులును గాల్బలముల్ ధవళాతపత్రముల్
పనుల మెలంగు దాసులును బాలును నేతులు ధాన్యరాసు లిం
కనుగల యాసువస్తువులు కల్పనకందవు విస్తరంబునన్ ॥౪౫॥

సీ॥ యజ్ఞమంత్రములకుఁ బ్రాజ్ఞభూసురశాస్త్ర
చర్చవ్యాఖ్యను సమకూర్చుచుండ
భూసురాశీర్వాదములకు రాజన్యుల
జయనినాదంబులు జయము నొసఁగ
హోమధూమములతో నొక్కటై యరుదగు
ధూపముల్ క్రొత్తావిఁ జూపుచుండఁ
దగఁ జెప్ప వనసల ధాటికి మంగళ
తూర్యశబ్దంబులు తోడ్పడంగ

గీ॥ ధర్మజుఁడొనర్చు నశ్వమేధమ్మువింత
చెలువములఁగల్గి యెల్లర చిత్తములను
వివిధరీతుల ఁజెలఁగించె, వేడ్కలకు
మేరలేదయ్యె నెల్లెడ శ్రీరహించె ॥౨౬॥

సీ॥ మహనీయమగు గద్య మధురమ్ము నౌ కావ్య
ధారామృతముఁ గవుల్ ద్రావుచుండ
శిశువేద్యమునయి యచ్ఛిన్న సమాధిదం
బగు గానరసముగాయకులు పంచ
శివమూలమై కళాశేవధియౌ నాట్య
మును నటుల్ బహువిధంబులుగఁ జూప
భూసురభక్తి నభ్యుదయకీర్త్యాశల
నరపతుల్ భూరిదానముల ఁజేయ

ఆ॥ నరులకే కాక సురలకుఁబరమతుష్టి
దొరకె, నమరుల ఁదనుపనా దొరయొనర్చు
సరిద్విజన్నంబు మూలాన దొరకెనౌర
సురలకే కాక నరులకుఁ బరమతుష్టి. ॥౨౭॥

సీ॥ భూసురులందెడి భూరిదక్షిణలెంచి
ధనదుఁడైనను దన తలనువంచు
నాశ్రితులకుఁ బ్రభు వాదరంబున నిచ్చు
రత్నంబులబ్ధి కబ్రంబు ఁగొలుపు

ఘనచేలదానమ్ము జనులలోనఁ గుచేలు
డెట్టుండునను ప్రశ్నఁ బుట్టఁజేయు
వివిధాదనముల యావినిఁజూడఁగనె భుక్త
హవ్యామరతతి జిహ్వలు చెమర్చు

గీ॥ ఇంక నెన్ని యోదానంబులేపు మీర
నెందుఁ జూచిన నాయజ్ఞమందు దాన
వస్తువుల మేల్మియు ననూహ్య విస్తరంబు
ననమరీతిని స్పర్థించు చెనఁగెననఁగ ॥౪౮॥

3

చ॥ అదియొక చల్వరాతి నవహర్మ్యము, శిల్పకళావిధాతలిం
పొదవఁగ సృష్టిచేసినది, యున్నతముల్ బహు
విస్తృతంబునై
సదముల హృద్య శిల్పములుస్తంభ సహస్రముఁ
బెక్కు శాలలున్
మదిఁ దనియించు మందపవమానము వెల్గుడుగల్గి
శోభిలున్ ॥౪౯॥

క॥ ఉన్నత శిఖరంబులచే
మిన్నంటెడునదియు నీలమేఘాలగుడిన్

బున్న మాచంద్రుఁడో యనవె
ల్గున్న నారాయణ వృద్ధుఁ డిమ్మగనై ||౫౦||

శా॥ ఆ ప్రాసాదమునందు నిందుకుల వార్ధిక్షేత్రంబు కీర్తిస్థలీ
శా ప్రత్యగ్రమునందనావర్య సత్కులైశ్వర్యంబు కార్యంబునన్
విప్రశ్రేణుల కెల్ల భోజనములన్ బెట్టించుచుండెన్ సుధా
ధ ప్రత్యగ్ర సుభక్ష్య భోజ్యములతోఁ జోసీయసంపత్తి
తోన్ ||౫౧||

ఉ॥ ఆగత విప్రకోటికిట స్వాగతమిత్తురు పాద్యమర్ఘ్యముల్
చేగమలించి మేలయిన పీటలఁ గూరుచుండఁ బెట్టి, పెట్టి ర
మ్యాగరుధూపముల్ నిడుపుటాకుల పక్వాన్నముల్
బాగుగ భక్ష్యముల్ ఘృతముఁ బప్పును శాకము
లింపు మీరఁగన్ ||౫౨||

సీ॥ పాలుఁ బెరుగును మరి మజ్జిగ బహుపక్వంబు
లైన తిండ్లను వడ్డించి యాదరమున
మధుర పానీయములనిచ్చి మంచిపండ్ల
నిచ్చి కడుపులునిండ భోజనంబుఁ జేసి ||౫౩||

గీ॥ శీతలముగఁ గాడ్పు వస్తార సిద్ధపరచి
విడెములను గంధసుమములు నిడుచు రంత
భూసురుల్ సైసైయని విభుఁ బొగడికొనుచు
నన్నివిధములనాశీర్వదించి చనఁగ ||౫౪||

క॥ దినదినము శ్రోత్రరుచులన్
మొనయున్ వంటకములచటఁ బొట్టలునిండన్
దినిరన్ భూసురతతి మఱి
దినపురుషుల కెదురు చూచు తెఱఁగేర్పడఁగన్ ॥౫౫॥

క॥ ఒక వేయి జనము బ్రాహ్మణు
లొకపరి భోజనము సేయ నొకపరి మ్రోఁగన్
ఒకగంట యందుఁగలదది
యొకదినమున కెన్ని సారులో మ్రోఁగు వినన్ ॥౫౬॥

శా॥ ఎన్నో నాళ్ళిటు లేక నొక్కదినమందే తెంచె నారామునీ
రున్నా నావిధకుంజమధ్యగతమార్త్రోవన్ ద్విజస్తోమముల్
వన్నిటన్ దమచేతులన్ గడుగునా ప్రాంతానికిన్ నాసయున్
గన్నల్ పండువుసేయ నానకులమున్ మధ్యాహ్నకా
లంబునన్ ॥౫౭॥

క॥ వచ్చి భుజించిన విప్రులు
వచ్చి కరంబులనుగడుగఁ బన్నీ రేరై
వచ్చిన వేగమనకులము
వచ్చి శరీరంబు నెల్ల వారిఁ దడుపుచున్ ॥౫౮॥

క॥ పారలాడఁ దోడఁగఁగానీ
యరుదగు తనకోర్కె తీరదయ్యెన్ మఱియున్

మరియును దేహమునీటఁ
బొరలించుచువచ్చె నొక్క భూమిసురాంగన ॥౫౯॥

ఉ॥ ఆపతులంబుఁజూచి కనుసన్నను వంపుచుఁ దోడివారికిన్
మానుగఁ జెప్పఁ గౌతుకము మానసముల్ నులిపెట్టనెల్లరున్
గానఁగవచ్చి మ్రుంగినసగంబు శరీరము కాంచనంబుగాఁ
గానఁగవచ్చినన్ గనిరి కానఁగరాని మహాద్భుతమ్ములన్ ॥౬౦॥

చ॥ "ఇదియొకవింత" "చూడమిదియెన్నఁడు" "మ్రుంగిన బంగరౌటకే
య్యదియొకతంబు" "దేహమునసర్ధము యిట్లయి యుంటదేలొకో"
"యుదకములందిటుల్ పొరలుచుండుట యేటికో" "దేహమీక్రియన్
గుదురుగ బంగరయ్యెడినొకో" "యిదియెట్టిరహస్యవేదియో"! ॥౬౧॥

చ॥ అనిపలుతీరులన్ బలుకుచచ్చటివారలు ముక్కుపైన వ్రే
ళ్లనిడుచుఁ గేలుత్రిప్పుచు నలబ్ధసమంజసహేతుతన్ విలో
కనమొనరింప నొండొరుముఖంబటు కెంతయుఁ గౌతుకంబునన్
జనపతి సంఘముల్ స్వపరిచారకవర్గము తోడవచ్చినన్ ॥౬౨॥

క॥ నకులము నీటఁ బొరలుట
యొకకొంత పరిత్యజించి యూర్పులు నిగుడఁ
బ్రకటించుచు విఫలశ్రమ
నృకులంబుల మాటలాడు చిట్టని నోడిపెఁ ॥౬

క॥ "కొండంత యూస యెల్లఁ
బెండయ్యెఁ దుదకి దేటి వితరణ" మనినఁ
మెండగు నచ్చెరువొకత్రుటిఁ
గొండంతలై యాడు జనులగుండెలు నిలిపెఁ ॥౬

గీ॥ వెంటనే జనులందున విస్మయంబుఁ
దెలుపు గుజగుజల్ పెరుగుచుఁ గలకలంబు
గొలుపరాజుల పరిచారకుల్ జనులను
సరిగఁ గూర్చొననియమించి సర్దఁ జిరి ॥౬

శా॥ ఆమధ్యాహ్నమునందు దివ్యమగు నాహార్మ్యంపు ప్రక్కేవఁ
మ
రామానోకహరాజి నీడల జనుల్ రాజుల్ సుఖాసీనులై
యేమో యీనకులంపు వింత చరితం బెట్లున్నదో చూతమం
చామాటాడెడి ముంగిసన్ గని "మహాత్మా" యంచు
సంప్రీతితోఁ ॥౬

శా॥ "నీవెవ్వండవు వింతముంగిసవు విస్పొంపంగ దే యెట్లు నీ
కీవాగ్వైఖరి యబ్బె మేను కనకం బెట్లాయె నర్ధంబు నీ

ఏవారిన్ బోరలాడ నేమిక తపో నిశ్రేష్ఠపో దానమున్
భావంబందుఁ దృణీకరింపఁ దగునే వాంఛించి
లైశ్వర్యమున్ " ||౬౭||

మ|| అనినన్ ముంగిస యిట్లు పల్కె "జనులారా రాజులారా తగన్
వినిపింతున్ స్వచరిత్రమెల్ల నయినన్ మీలోన ధర్మజ్ఞుఁడో
జననాథాగ్రణి ధర్మజుండు కలఁడే సద్దాన మర్మంబునా
కనుభూతిన్ విశదంబుగాఁ దెలిసె నేఁడాశ్చర్యమున్
గోల్పడిన్" ||౬౮||

క|| అనిపలికిన నా రాజులు
వినయముగా ధర్మసూనుఁ బిలువఁగఁ దగునా
జనపమును బంచిన వారును
జనిధర్మపు మర్మమెఱుఁగు జంతువుఁ బొగడన్ ||౬౯||

క|| ధర్మజుఁడు పొంగి వేగము
పూర్తి జనుల నెల్లఁ దోడుకొని యరిగెన్ దాఁ
చేర్చెన్ వ్రమపోట్టయ్యున్ (౧)
ధర్మపు మర్మం బెఱుంగు నకులముఁ జూడన్ ||౭౦||

శా|| ఆయారామమునందె స్నిగ్ధతరురమ్యచ్ఛాయయందే ప్రజల్
వ్యాయామాధీశులు ధర్మవేత్తలును నానారాజలోకంబు నెం

తో యేపారఁగఁ గొల్వు తీర జననాథుండంతనామునింగిసన్
జేయింపారఁగఁ బట్టికూర్చొనఁగఁ జేసెన్ బ్రక్కలో
గద్దియన్ ॥౨౧॥

ఉ॥ ఆనకులంబు ధర్మజు ముఖాబ్జముఁ జూచుచు ధర్మవేత్తలన్
ధీనిధులన్ ధరాపతుల ఁదేకువఁ జూచుచు నెల్లవారలన్
మానుగఁ జూచుచున్ బ్రియమునన్ మృగపక్షిలతాధ
రాజసం
తానముఁ జూచుచున్ బలికె ధర్మ్యవచోవిభవంబుఁ
జూపుచున్ ॥౨౨॥

౪

శా॥ "సక్షుప్రస్థుఁడసంగనొక్కద్విజుఁడా శాపాశమున్ ద్రెంచి సం
సక్తిన్ బాసి విరాగయోగి యగుచాసర్వేశుఁ జింతించుచున్
భక్తిన్ ధర్మముఁ గల్గి మోదమలరన్ బ్రహ్మజ్ఞుఁడై
యొప్పెఁదా
భక్తిన్ దాగినముత్యమట్లు గరిమన్ జూపించుకోకెచ్చటన్
॥౨౩॥

ఉ॥ పూతశిలోంఛవృత్తులనె పూటకుఁ బూటకు భుక్తి కావలెన్
జేతను చాలమెత్తనిది; చేయఁగనోపఁడు సుంతహింసయున్

శీతము రాగహీనత సుశిక్షితమాట సహించుఁ గష్టముల్
పతరిదుఃఖమందదు; గణించు సమస్తము నాత్మకీడుగన్ ॥౨౮॥

ఉ॥ ఎదుటిజనంబు ఖేదపడుటింతయు నోర్వఁగఁ జాలఁడెంతయున్
వాటిఁ గరుణించి కష్టపడి మాన్పఁగఁ జూచును వారి
ఖేదమున్
గుదురగు జ్ఞానముల్లసిలఁ గోరడు పుణ్యఫలంబు సంస్మృతిన్
దదరఁగనీడు బుద్ధియును చేరదు పాదరసంబు నెప్పుడున్ ॥౨౯॥

ఉ॥ ధనమది లేకయున్నఁ దనదగ్గరఁ బాండితి యెంతయుండినన్
ధనమ్మృగతృష్ణకై బ్రతుకు దబ్బఱ చేయఁగ లేదు పోవలే
దనుపమదాతలన్ యశము నందిన రాజులఁ జూడ దాన్త్రియం
దనుపముఁడై వెలుంగు నతఁ డబ్ధిగభీరుఁడు ధీరుఁ
డెప్పుడున్ ॥౩౦॥

సీ॥ ఆతని యర్ధాంగియును వారియాత్మజుండు
నతని యర్ధాంగియును గూడ నతనిఁ బోలి
యుండి రెల్ల గుణాల, నానిండు గృహము
శ్రీనివాసమ్ము నాఁదగి చెలఁగుచుండె ॥౩౧॥

సీ॥ శ్లాఘఁదగ విధివిరచించి వరుసఁ
గొన్ని రోజులు వర్షమే కురియదయ్యె

సరిగఁ బంటలు పండక కఱవు వచ్చె
దేశమెల్లను క్షోభించె దీనమగుచు ॥౭

క॥ క్షామము భీకరమైయు
ద్దామ భయంబెల్ల జనుల దండడి పెట్టెన్
క్షేమమునన్ గఱవయ్యెన్
శ్యామలజలధరము కంటనైనన్ జూడన్ ॥౭

శా॥ పాతాళంబున కేగె గంగ, తరువుల్వాడయ్యెఁ దిర్యక్కులున్
మేతల్ నీరును లేక స్రుక్కె భువిలో మెండయ్యెఁ దాపంబు
ఖ్యాత క్షేత్రములెల్ల బీళ్లుపడెఁ జీకాకందె రజ్యద్బుభు
క్షాతృష్ణాగ్నుల నార్పలేక నరలోకంబెల్ల నయ్యెడునన్ ॥౮

సీ॥ పేదసాదలు గడ్డలు వెదకి తినఁగ
మొదలు పెట్టిరి, ఎందరో వదలియిండ్ల
నూళ్ల, దేశంబు నయితము, పిల్ల, మేకఁ,
గట్టుకొని వేరుదేశాల కట్టెచనిరి ।౮

క॥ నిజము పేదలబలులెందరో
గురియైరి కరాళకాల కోపాగ్నికి, ని
ష్ఠురులైరుదారచిత్తులు
దురంతమయితోఁచె నెట్టిదొరలకునైనన్ ॥౮

సీ॥ ఏవో కొన్ని భూములు మాత్రమెవరో కొంద
రర్థవంతులు పాతాళమంతలోతు
నుండి కపిలెలతో నీటి నుద్ధరింపఁ
జేసి సాగు చేయించి రచ్చెగువుగాను ॥౨౩॥

ఆ॥ వస్త్రప్రస్థ కుటుంబము
శక్తి కొలఁదిఁ గష్టపడుచు సంపాదనచే
భుక్తిఁ గనుచుండె నసువుల
రక్తములై మేనినుండి చనకుండంగన్ ॥౨౪॥

ఉ॥ ఒకపరి చాలకష్టదశనొందిరి వారలు, కొన్ని నాళ్లు తిం
టకు లభియింపదయ్యె వికటంబగు నాకలి బాధపెట్టఁగా
నకట కసీన మొక్క కడియైనను, నాకలమైన నెట్టకే
లకది యనూహ్యదుర్భర విలంబిత జీవనమృత్యు సంధియే
॥౨౫॥

మ॥ తొలకొక్కనాడు నల్లురును దుస్సహమాశ్రమకోర్చి మెట్లో నె
మ్మదిఁ బోలఁగన్ గడించిరొక మర్త్యునకున్ సరిపోవు
ధాన్యమున్
వెతతోఁడ వైవమంచెనిది చయ్యన నింటికిఁ దెచ్చివండి మే
క్కలఁగఁబోవు ప్రాణములఁ బారఁగ నీయక చిక్కఁ
బట్టుచున్ ॥౨౬॥

గీ॥ వేగయామున్నమును నాల్గుభాగములుగఁ
బంచికొనివారు తిననున్న—వచ్చెనొక్క
యతిథి యొకఁడును వారలయట్లె చావు
బ్రతుకు సంధిలో నాఁకట బడలుచుండె

గీ॥ వారలాతనిఁజూచిరి వాఁడు వారి
దీనదృక్కులఁజూచె నాదృష్టులందె
తెలిసిపోయెఁ బరిస్థితి—దివ్యగంగ
నాగ నుప్పొంగె నదె కరుణాస్రవంతి

గీ॥ అతిథి వాకిటనున్నాఁడు—అదియుఁజిన్ని
గుడిసె, త్రాణయేలేని యాబడుగుచేతు
లేయొసంగెను స్వాగతమాయతిథియుఁ
గనులకగుపించె నన్నముఁ దినుచుఁ ద్రుటిని

క॥ మొదలాసక్తుప్రస్థుఁడుఁ
బిదపన్ దద్భార్య, పిదపఁ బ్రియపుత్త్రుండున్
ముదమున నన్నమునిచ్చిరి
సదయత నాయతిథి కతఁడు చాలబుభుక్షన్

ఆ॥ వె॥ తినియు దానినెల్లఁ దృప్తుఁడు కాకున్నఁ
బసితనంపు ముగుద పరమసాధ్వి

మోడకన్న మొసఁగెఁ గోడలు నదితిని
తృప్తుఁడయ్యె నతిథి దేవుఁ డంత" ॥౯౧॥

॥ అనవిని తద్దేశపరతన్
వినుచుండిన ధర్మజుండుఁ బృథివీశులునా
జనులును బశుపక్షులు నా
గన్ నిట్టుసురు విడిచిరంతఁ గథసాగెనిటుల్ ॥౯౨॥

॥ "ఓ ప్రాణులార! యన్నము
నాప్రాణులు ప్రాణికిడిరి ప్రాణాల్నిలుపన్
స్వప్రాణములె చలించెడి
యాప్రాణ పరీక్షలోఁ గృపాన్వితమతులై ॥౯౩॥

॥ జనకుని నెంచనిట్టిదని మాటలఁ బల్కఁగరానియాబుభు
క్షుదగమల్ల వెన్నునకు నక్తముగాఁ దనువెల్ల బెండుగాఁ
గన్నులను జిమ్మచీకటులు గ్రమ్మఁగ వీనులు మూసికొంచు రా,
జనకుని బోల, వర్ధిలెనమందత నొక్కకృపామృతంబుతోన్
॥౯౪॥

॥ ఆయమృతమునుగల దేవత
యాయాత్మయయిన ఖేదమయినను గనలే
దాయన్న మతిథి కిడి తమ
కాయన్నము లేకయున్న నే స్థితినున్నన్ ॥౯౫॥

గీ॥ అతిథి సంతృప్తిఁ గన సతి హర్షమంది
రతఁడు భుజియించి, నీటినాప్యాయనముగఁ
ద్రావి లేచి వెలుపలఁ గరమ్ముఁ గడుగ
వచ్చెఁ దిగ్మాంశుఁడును తన ప్రభ నడంచె ॥

క॥ సరిగా నా వేళకు నే
నరిగితి మధ్యాహ్నమప్పు డతితృష్ణనన్
ద్వారపెట్టె, నీరెయెందును
గలవయ్యెన్ గాని యతిథి కరములు గడుగన్ ॥

మ॥ ధరపై నీరొక కొంతపడ్డఁగని యత్యంత ప్రమోదంబునన్
ద్వరగానచ్చటికేగఁ జిత్రముగ నా దాహంబె లోపించె,
ధ్ధరముల్ వ్యోమమునన్ జనించెనయనో త్సాహంబుగా
నోక
త్సరమైయుండెను లేక, శీతలమరుత్సంచారమున్ గ్లైఁబో
॥

మ॥ పరమోత్సాహముతోడఁ బొంగుచుఁ గరప్రక్షాళనక్షి
ద్వర నీరంబున సిక్తమైన ధరణీ భాగంబునన్ బొర్లితిన్
గరమాశ్చర్యకరంబుగానపుడు నాకాయంబునం దర్ధమి
ట్లరుదౌ స్వర్ణమయత్వముం గనెఁ బ్రభల్ వ్యాపింపఁగా
నంతటన్ ॥

నల్లని మేఘముల్ దదలనాలుగు వైపులలేచి మూలలై
యుల్లసత్స్ఫురితిన్ గనుచు నాకసమెల్లను గప్పివచ్చినన్
బెల్లుగ నెడమాయుచును ప్రీతిని గూర్చెడి సౌమ్యతాగుణం
బెల్లెడ నిండఁ జండువుగ, హెచ్చుగవీచెను శీత వాతముల్
॥౧౦౦॥

సుమనః ప్రీతికరంబై
శమనంబొనరించు దంత సంతాపములన్
అమృతమ్మని చూపించుచు
సమృత సమంబగున యట్టియమృతముగురిసెన్ ॥౧౦౧॥

అతిలోకపటిక శుభ్రం
బైన చరాచర జగత్తు హర్షోత్కర్ష
శ్రీనిగుడఁ గ్రొత్త తీరులఁ
గానంబడియెన్ సువర్ణ కమనీయంబై ॥౧౦౨॥

కన్నులకు చల్లగానవుడు కంటికతుల్య కృపార్ద్రచిత్త సం
పన్నుల, దుర్భరార్తికర పావకతుల్య నిరంతర క్షుదా
ఛిన్నవిభిన్న సత్వ వివశీకృత శల్యసమానలాంగకా
పన్నుల, దీన దుస్సహావిపన్న దశార్థి సమర్పితాన్నులన్
॥౧౦౩॥

కని, బాధిత చరిత్రమ్మును
కనికరముతో పిల్లలతోఁ గన్గొని సతులే

నొనరించితిఁ బులకించుచుఁ
గనులఁ సంతోష బాష్ప కణములు రాలఁ ॥౧౦౪॥

క॥ ఆవర్షమెల్ల వానికిఁ
దావర్షించెఁ హితంబుఁ దనుపును శుభముల్
భావ ప్రశాంతి భుక్తియు
ధీవిలసన మాదిగాఁగ దీరనిలక్ష్మిఁ ॥౧౦౫॥

౫

సీ॥ అప్పటినుండి కాయంబున మిగత స
గంబుసై తము రమ్యకనకమయము
గాఁ జేసికొననెంచి ఘనముగా సన్నదా
నంబులుజరుగు స్థానములకెల్ల
నేగిమెంతో ప్రయత్నించి పరీక్షించి
తినిగాని కాయంబు కనకమయము
గాదయ్యె నవియెల్ల ఘనవైభవంబున
నీ ధర్మజుని యీవికీడుగా
గీ॥ ఇట్టిదానముల్ నాలోసయిచ్చుఁ దీర్చుఁ
జాలవనియెంచి యట్టులే చాలయేండ్లు
వేచియుంటిని తులలేని వితరణంబుఁ
జూచు నాశతోఁదుదకు భూసురగణములు ॥౧౦౬॥

ఈనరనాథవరాళి యమరేంద్రసమాన మహావిభూతి వి
ద్యానయశాలి భూసుర సురార్చన తత్పరుఁడీసురాంశ తే
జోనిధి ధర్మసూనుఁడిటఁజోద్యముగా నొనరించుచున్న యీ
దానపుపేరిమిన్ బొగడదాని వినంగనె నామనంబునన్ ॥౧౦౭॥

గుట్టుగనున్న యీయురిది కోరిక వేగమయంకురించి తాఁ
జెట్టయి మారినన్నె త్రుటినిఁ జెల్వగు నాకులఁ బూలశోభిలన్
నెట్టన తత్ఫలంబుఁగన నేనరుదెంచితి విప్రసంఘమున్
బొట్టలునిండ వచ్చి కరముల్ గడుగన్ బ్రవహించు నీటిలో ॥౧౦౮॥

పొరలాడితి, మరిమరియున్
బొరలాడితిఁగాని నా విచిత్రపుటాశా
తరువు ఫలియింపకన్లే
ధరపైఁ గూలెన్ విచిత్రతర సత్యంబున్ ॥౧౦౯॥

కనుఁగొంటి నిచట నీరా
జొనరించెడి యతులవైభవోపేతంబై
చనుదానం బాకరుణా
ధనదీనుల దానమునకుఁ దగు నీడగునే " ॥౧౧౦॥

అనియాతీరునఁ బల్కుటేతడవుగా నామాటలన్ విన్నయా
జననాథాదుల సంభ్రమంబును మహాశ్చర్యంబు రెట్టింప వెం

టనెయా ముంగిసమూఁ సగమె యట సువర్ణత్వంబున
రమ్యాంగుఁడై
మునినాథుం డొకరుండు కానఁబడె సొంపుల్ గుల్కఁ
నాగద్దియన్ ॥౧౧౧

ఆ॥ వె॥ శాంతమూర్తి నిరతసంతుష్టుఁడాతని
యుందుసఖము ముఖంబునందు బ్రహ్మ
తేజమున్ సుధయు విరాల్లు చుండె, మ
హాత్ముఁడు జమదగ్ని యతఁడ చూవె ॥౧౧౨॥

గీ॥ జంతు వాక్యములందలి సత్యమునకు
నలరు చాశ్చర్య పడుచు బాహ్యమునె మరచి
ధర్మజుఁడు మునిఁబూజింపఁ దడవు సేసె
నపుడు దివినుండి మునిఁగూర్చి యనిరియిట్లు ॥౧౧౩॥

మ॥ పితరుల్ వారల "ధర్మకార్య సహనం బేనాఁడు శాపానికిన్
గతమయ్యెన్ గద, దానిఁ బాపికొనఁగాఁ గార్యంబ మానుండివీ
వతి వైరాగ్యముతో నెఱుంగ వయితస్సైనన్ గృపన్ నిర్ణయిం
చితిమద్దానిని గూడ లోకహితమున్ జింతించి
స్వాంతంబునన్ ॥౧౧౪॥

సీ॥ "ధర్మకార్యంబు నొకదానిఁ దగినరీతిఁ
జూచి యాక్షేప మొనరించి చోద్యముగను

ధర్మమంజలి మర్మంబు ధరణికెల్లఁ
జాటిసత్ శిక్షఁదీరును శాప''మనుచు ||౧౧౫||

గీ|| పర్వరచియుంట మెరుఁగక యేమహాత్మ,
యద్వితీయుఁడుగానిప్పుడట్లొనర్చి
ధరణికెల్లను జాటితి దానమహిమ
లోని తత్వము, తత్వవిల్లోకపూజ్య ||౧౧౬||

క|| తీరెన్ శాపమ్మింక నే
పారు చిరంజీవివగుచు బ్రహ్మజ్ఞాన
శ్రీరంజిల్లఁగఁ జల్లగ
నో రమ్యగుణాఢ్య మానవోత్తమ'' యనుచున్ ||౧౧౭||

శా|| అంతన్ ధర్మజుఁడా మహర్షికి సపర్యల్ చేసి యామహాని వృ
త్తాంతంబెల్ల నెరుంగనిచ్ఛపడ నాతండా జనుల్ మెచ్చఁగా
శాంతాద్యాత్మగుణంబులన్ మనములన్ సంక్షిప్తరీతిన్ స్వవృ
త్తాంతంబున్ వినిపించి యిట్లుపలికెన్ దానంపు
తత్వంబుఁదాన్ ||౧౧౮||

సీ|| "ఏప్రాణిగాని స్వహితముసక్తి తోడ
ప్రాణులపైఁ జాలపరకు ధరణి
నాధారపడియుండు కందుచే నెల్లర
హితము ప్రాణులు పరహిత మొనర్చ

టను బట్టియుండును ; తనహితమే చూచు
కొను బుద్ధి హెచ్చినఁగొనకుఁగల్గు
ద్వేషముల్ యుద్ధముల్ తీరనికష్టము
లట్లుగాకందరు నన్యహితము

గీ|| నాత్మనెంచి దానికయి ప్రయత్నపడిన
నెల్లరకుఁ దనకుఁగడుమేలెసఁగుఁ గాని
ప్రాణులందుఁ బరార్థతత్పరులై యరుదు
స్వార్థపరతయె హెచ్చుగా జగతి నుండు ||౧౧౯||

గీ|| ప్రేమ, కరుణ, జ్ఞానంబు, నిష్కామతయును,
ధర్మపరతయు మొదలుగా ధరణిఁ గలవు
పరహితంబును గల్గించు పనులకెల్ల
నివియె మూలంబులై యుండు నెంచిచూడ ||౧౨౦||

క|| అన్యహితంబే ధర్మము
పుణ్యమునకు మూలమదియు, పురుషార్థములన్
మాన్యతనిచ్చును సర్వుల
ధన్యుల నొనరించునీడు దానికిఁ గలదే ||౧౨౧||

క|| దానినె దానంబనఁదగు
దానంబన్యహితకృతమె, ధర్మములెల్లన్
దానముననణఁగి యున్నవి,
దానముకార్యంబు సర్వదా ప్రాణులకున్ ||౧౨౨||

క॥ దానపుమహిమయు మోఘము
దానము నానావిధంబు దాతృస్థితియున్
దానముఁ గొనువాని స్థితియు
దానపు హేతువును బట్టి తగఁ బరికింపన్ ॥౧౨౩॥

క॥ కేవలకరుణామృతమే
భావముఁ బ్రేరేపఁ దనకుఁ బ్రాణములైనన్
బోవఁగనున్నను, దానిని
భావింపక దానమొసఁగువాఁడే కృతియౌ ॥౧౨౪॥

శా॥ సక్తుప్రస్థుఁడు వానిపుత్త్రుఁడును, తజ్జాయల్ కృపాపాత్రసం
సక్తిన్ బాత్రకులాదులెంచక ఫలాశన్ బొందకావంతయున్
శక్తిన్ మీరిన దానమిచ్చిరదియున్నంబింతే నైనయున్నన
వ్యక్తాతుల్య మహాత్మ్య పూర్ణమయి యొప్పారెన్
విచిత్రంబుగన్ ॥౧౨౫॥

ఉ॥ ధర్మతనూజుశీలమును, ధర్మపరత్వమునే నెఱుంగనే,
ధర్మములందు వారలును, తత్త్వవిదుండగు సీతఁడున్ దగన్
మర్మ మెఱింగి చూచిన సమానులె, నైనను వీరి దానముల్
పేర్మిని బోలవొండొకటి భిన్నములం దువచింప వచ్చితిన్
॥౧౨౬॥

క॥ బలధనవిద్యాబుద్ధుల
కలిమి పరార్థంబు నైనఁగాదే యిలశ్రీ
విలసనము హెచ్చగు తమ
కలిమిఁ బరార్థము సలుపుటకర్తవ్య మగున్ ॥౧౨౭॥

గీ॥ అధికధనవంతు ధనము పరార్థమగుట
దానిదానము సమమె స్వార్థంబులేని
స్వార్థదానంబునకు దానవస్తువిస్త
రంబుమాత్రమే తగుప్రమాణంబుకాదు ॥౧౨౮॥

క॥ కలవారు లేనివారును
సలుపఁగవలె శక్తికొలఁది సద్వ్యాలకొఱకై
యిలలోన దానయజ్ఞముఁ
గలుముల వర్షించునది జగత్తునకెల్లన్ ॥౧౨౯॥

ఉ॥ ఉత్తమదాన మెల్లపుడు నుత్తమ తృప్తినొసంగు దాతృతన్
సత్తమశీలమున్, కరుణ, సామ్యగుణంబును సానుభూతిన
త్యుత్తమరీతి నెల్లెడలనున్ ప్రాఁకఁగఁ జేయు విద్యసం
పత్తును బంచునెల్లరకు వర్ధిలఁ జేయు నిరంతరంబు శ్రీ. ॥౧౩౦॥

శ్రీ మహాలక్ష్మీ చరణారవిందార్పణమస్తు

# లఘు టిప్పణి

పద్యసంఖ్య—

1. శ్రీమత్ అను మొదటిపదము "దానము" ను సూచించును. కరుణామూర్తి అను పదము ఉత్తమదానమునకు బీజభూతమగు కరుణను సూచించును. వేదాత్మకుఁ అను పదము జ్ఞానమును సూచించును. ఈ కావ్యకథావస్తువునఁ గల యుత్తమ వస్తువుల సూచన యీ మొదటిపద్యమునఁ గలదు.

2. "అఖిల విద్యల నభ్యసించినవాఁడు ; అరయ మహాత్ముఁడు ;" అనునవి జమదగ్నిమహర్షి యొక్క యమానుష శక్తులను సూచించును. అతఁడు క్రోధాధిదేవతను కన్నులారఁ జూచును. పితృదేవతలవాక్యముల వినును. సప్త ప్రస్థ చరిత్రమును లోవెలుంగునఁ గన్గొనును. మూఁగి సైనను మాట్లాడును.

i3. అనంతమూర్తి—చూపునకు పూర్తిగ గోచరము కాక యనంత స్వరూపుఁడైయుండు పరమాత్మ.

14. పరత్వము—మునిలోని శాంతగుణ పరత్వము. (శ్రేష్ఠత్వము).

18. ఇచట శ్రీ శివానందలహరిలోని "నరత్వం దేవత్వం నగవన మృగత్వం మశకతా........." అను శ్లోకముయొక్క భావమునను సంధించుకొనునది.

23. దుర్దాంత నితాంత తేజఃకరరాజులు — పరమాత్మజ్యోతి యొక్క కిరణసమూహములు.
కొంతవెల్గెను = కొంతసేపు వెలిఁగెనని యభిప్రాయము.

24. 23వ పద్యమునఁ జెప్పిన విషయమే యిందుదాహరింపఁ బడియున్నది.

26. పిశాచుఁడు = దేవయోని విశేషము.

27. చీకట్లు = ఈ పదము అంధకారమునుమాత్రమే కాక ఉపపాండవుల నిద్ర, అశ్వత్థామ యజ్ఞానము మొదలగువానిని సూచించును.

29. “మానసమందున హింసతర్కములు” అనుచోట “మానసమందున+హింసతర్కములు” అనియును, “మానసమందులు+అహింసతర్కములు”
అనియును పదచ్ఛేదము చేయవచ్చును. అనఁగా హింసాహింసల తర్కములను మథనమా ధర్మజుని మదిని గలంచెనని భావము.

34. “కాలకంఠార్పితంబై” అనుచోట ఎట్టి దుఃఖమైనను కాలము మ్రింగి వేయునని భావము. దుఃఖము వశించునను టాట ; తాత = భీష్ముడు, బ్రహ్మదేవుడు; కాలకంఠుఁడు=శివుఁడు.

45. దాసులు = (1) పరిచారకులు, (2) పరిచారికలు.

46. ఈ పద్యమున చాతుర్వర్ణ్య సౌహార్దము గర్భితముగనున్నది.

77. శ్రీనివాసమ్ము = అనుచోట శ్రీ అనఁగా వట్టిధనమనునర్థము కాదు.
సద్గుణములను శ్రీయే.

81. “పిల్లతేఁక” అనుచోట “పిల్లామేకా” అనుజాతీయము,

94. కృపామృతంబు = ఇచట అమృత శబ్దమునకు నశింపనిదను
నర్థము సైతముకలదు.

101. మూఁడవపాదమునకు “నశింపలేదని చూపించుచు” అనియర్థము.

108. “మ్రాను” అనుపదమిచట పెద్దవృక్షమను భావమునఁ బ్రయో
గింపఁబడినది.

128. పరార్థము = (1) పరులకైయుండునది. (2) పరధనము.
రెండవసారి వచ్చు స్వార్థశబ్దమునకు స్వ+అర్థము
అనఁగా న్యాయముగాఁ గష్టపడి సంపాదించి
పూర్తిగఁదనకుఁజెందిన యర్థమని భావము.

130. ఉత్తమదానము = (1) దానములలో శ్రేష్ఠమైన దానము.
(2) ఉత్తమకర్మమగు దానము.

త్వరలో వెలువడును :—



# శ్రీ విలాసము

---

జగన్మాతయు, పరమాత్మ స్వరూపిణియు, సకలసద్గుణ సద్వస్తు స్వరూపిణియు, నిత్యసౌందర్యమూర్తియు నగు శ్రీదేవి విషయమై ఐహికాముష్మిక ప్రయోజకములగు మన్నన భావము లెన్నిటినో గల ఖండకావ్యము. 108 పద్యములు గలవు. నేటిమానవప్రపంచమునకత్యంత మావశ్యకము లగు నూతన భావములు కలవు.

ప్రతులు దొరకుచోట్లు :—

1. L. Krishnamurti B.Sc., B.L.,
   Advocate,
   37, K. V. Temple Street.
   Bangalore-2
2. Bharat Book Depot,
   Nut Bazaar,
   Hindupur, (Anantapur Dt.)

వి. వి. సుబ్బయ్య అండ్ సన్స్, ప్రింటర్స్, బెంగళూరు-2.